# పాఠము 6: ఆత్మీయ వరములు

## A. వివిధ ఆత్మీయ వరములు

1) 1 కొరింథీయులకు 12:1, 11 నిజమైన ఆత్మీయ వరములన్నిటికీ ఉమ్మడిగా ఉన్న లక్షణము ఏమిటి? (అబద్ధమైన వరములు కూడా ఉన్నవి.)

2) 1 కొరింథీయులకు 12:7 ఈ వచనములో అపొస్తలుడైన పౌలు ఏ ముఖ్యమైన సత్యములను బోధించుచున్నాడు? (1 పేతురు 4:10—11 కూడ చూడుడి.)

3) పరిశుద్ధాత్మ అనుగ్రహించు కొన్ని ఆత్మీయ వరములను పరిశీలించుడి: 1 కొరింథీయులకు 12:8—10, 28—30; ఎఫెసీయులకు 4:11—13; రోమీయులకు 12:6—8. ఈ ఆత్మీయ వరముల జాబితాల ద్వారా మనము ఏ పాఠములను నేర్చుకొనగలము?

4) పరిశుద్ధాత్మ మీకు ఒక ఆత్మీయ వరమును అనుగ్రహించినట్లు మీరు ఎప్పుడు గ్రహించితిరి?

5) ఒక వ్యక్తి తనకు దేవుడు అనుగ్రహించిన ఆత్మీయ వరములను ఏ విధముగా గుర్తించగలడు?

## B. భిన్నత్వములో ఏకత్వము

1) 1 కొరింథీయులకు 12:4—6 ఈ వచనములలో ఏ పదము మరల మరల ఉపయోగింపబడినది? దానికి కారణము ఏమిటి?

2) 1 కొరింథీయులకు 12:12—18 భిన్నత్వములో ఏకత్వమును పౌలు ఏ విధముగా వివరించుచున్నాడు?

3) 1 కొరింథీయులకు 12:19—27 ఈ భాగములో పౌలు ఏ ముఖ్యమైన బోధలను అందించుచున్నాడు?

4) మనము పోటీపడువారము కాక, సహకారముగా సేవచేయువారమని జ్ఞాపకముంచుకొనుట ఎందుకు ముఖ్యము?

## C. పరిశుద్ధాత్మ యొక్క శ్రేష్ఠమైన వరము

1) 1 కొరింథీయులకు 12:31 పౌలు ప్రస్తావించిన "అత్యుత్తమమైన మార్గము" ఏమిటి? (1 కొరింథీయులకు 13:13 కూడ చూడుడి.)

2) 1 కొరింథీయులకు 13 లో ప్రేమకు ఉపయోగించిన పదము అగాపే (Agapé). ఈ అగాపే ప్రేమను గూర్చి మీకు ఏమి తెలిసియున్నది?

3) 1 కొరింథీయులకు 13:1—8a ప్రకారము అగాపే ప్రేమను పౌలు ఏ విధముగా వర్ణించుచున్నాడు?

4) రోమీయులకు 5:5; లూకా 11:13 ప్రకారము మనము ఈ అగాపే ప్రేమతో ఏ విధముగా నింపబడగలము?

5) ఇతర ఆత్మీయ వరములను ఉపయోగించునప్పుడు అగాపే ప్రేమ పునాదిగా ఉండుట ఎందుకు అత్యంత ప్రాముఖ్యమైనది?

## D. భాషల వరము మరియు ప్రవచన వరము

1. కొరింథు సంఘములో భాషల వరమునకు విశేషమైన ప్రాధాన్యత ఇవ్వబడినట్లు కనబడుచున్నది..
2. 1 కొరింథీయులకు 14:1—5, 6—19, 20—27 ప్రకారము భాషల వరమును ఉపయోగించుట విషయమై పౌలు ఏ ఉపదేశము ఇచ్చెను?
3. 1 కొరింథీయులకు 14:39—40 ప్రకారము భాషల వరమును గూర్చియు, ప్రవచన వరముయొక్క ప్రాముఖ్యతను గూర్చియు పౌలు ఏ సాధారణ బోధను ఇచ్చెను?
4. భాషల వరము అనేక ఆత్మీయ వరముల జాబితాలలో పేర్కొనబడినప్పటికిని, **1 కొరింథీయులకు 12:30** లో పౌలు ఏ విషయమును నొక్కి చెప్పుచున్నాడు? *(1 కొరింథీయులకు 12:11 కూడ చూడుడి.)*
5. ఆది క్రైస్తవ సంఘములో భాషల వరము ఎక్కడ ప్రత్యక్షముగా కనబడెను? అపొస్తలుల కార్యములు 2:1—13; 19:1—8
6. యేసుక్రీస్తు శుభవార్తను వేరొక భాషలో ప్రకటించుటకు దేవుడు మీకు అవకాశమును అనుగ్రహించిన ఒక అనుభవమును పంచుకొనుడి.